సజావుగా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

జిల్లా రెవిన్యూ అధికారి బి.పద్మావతి

విశాలాంధ్ర బ్యూరో–పాడేరు : జిల్లాలో ఈ నెల 24 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.పద్మావతీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై గురువారం డిఆర్ఓ ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ఉదయం 09.00 గం.ల నుంచి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యానం 2.30 నుంచి సాయంత్రం 5.30 గం.లవరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 14162మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందులో పాడేరు డివిజన్‌లో 42 కళాశాలలకు చెందిన 7417 మందికి 13 పరీక్షా కేంద్రాలు, రంపచోడవరం డివిజన్ లో 31 కళాశాలలకు చెందిన 6745 మందికి 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు, స్క్వాడ్, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ మెయిన్ పరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య ప్రత్యేక అధికారి యం.వినోద్ బాబు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు కొండల రావు, ఆర్.టి.సి డిపో మేనేజర్ వి.శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి ఎస్.లీల ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.నవీన్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ స్టేటస్టికల్ ఆఫీసర్ జే.కైలాష్ రావు, తపాలా, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఉత్సవాలకు తావిస్తే... చర్యలు తప్పదు

ఎస్ఐ సంతోష్‌కుమార్

విశాలాంధ్ర–దుంబ్రిగూడ : అనుమతుల్లేకుండా ఎటువంటి ఉత్సవాలు జరుపుకున్న శాఖపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై ఎం సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా జూన్ 4వ తారీఖున వెలువాడే ఫలితాల దృశ్య ఎటువంటి సెలబ్రేషన్లు ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించకూడదని, అలాగే ఇటువంటి అల్లర్లు గాని గొడవలకు తావివ్వకూడదని ఆయన సూచించారు. సెలబ్రేషన్లు నిర్వహణకు పబ్లిక్ ని ఇబ్బందులు పెట్టకుండా తమ శాఖ ద్వారా తప్పనిసరిగా పర్మిషన్లు తీసుకొని సెలబ్రేషన్ నిర్వహణ చేసుకోవాలని ఆయన చెప్పారు. చట్టరీత్యకు వ్యతిరేకంగా ఎటువంటి ఉత్సాహ కార్యక్రమం నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ విషయాన్ని మండల ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైకాపా హ్యాట్రిక్ ఖాయం

వైకాపా యువ నాయకుడు రాజు (పండు)

విశాలాంధ్ర–చింతపల్లి : జూన్ నాలుగున వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో పాడేరు నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ కిటుముల పంచాయతీ కి చెందిన వైకాపా యువ నాయకుడు వనుము పావిడి రాజు (పండు) అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాడేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ విజయం నమోదు చేయడం ఖాయమన్నారు. విశ్వేశ్వర రాజుకి అన్ని వర్గాలలో ఆదరాభిమానం ఉందని, అభిమానులే గాక గడచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలే ఆయన విజయానికి సోపానాలుగా మారనున్నాయన్నారు. వైకాపా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని అపోహలు సృష్టించి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై నిందారోపణలు చేయడం తగదన్నారు. రాబోవు ఫలితాలలో పాడేరు నియోజకవర్గంతో పాటు, అరకు పార్లమెంట్ లోనూ వైకాపా సత్తా ఏంటో చూపిస్తామన్నారు. పాడేరు నియోజక వర్గంలో మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు పార్లమెంట్ లో గుమ్మ తనుజారాణి, అదే క్రమంలో వైకాపా అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ల కోసం ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని పాడేరు నియోజకవర్గ తెదేపా నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు.

రూ. కోటి 80 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర–జిమాడుగుల : మండలం కేంద్రంలో వంతల పంచాయితీలో రూ. కోటి 80 లక్షలు ఎంజీఎన్ఆర్జిఎస్ నిధులతో రాసపనుకు వరకు రోడ్డు పనులు ప్రారంభించారు అని స్థానిక సర్పంచ్ జీ పద్మ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుత్తేదారుడు అసంపూర్ణముగా రహదారి పనులు చేసి నిలుపుదల చేశారని ఆమె అన్నారు ఎన్నో ఏళ్ల గా రహదారి లేక రాసపనుకు గ్రామస్తులు వైద్యం విద్య అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉన్నారని ఆమె అన్నారు రహదారి రావడంతోవారి కల నెరవేరే రోజులు వచ్చాయని అనుకోగా గుత్తేదారుడు వైఫల్యం మో అధికారులు పరివేక్షణ లోపము తెలియదు కానీ రహదారి పనులు తూతు మంత్రముగా చేసి .కోటీ 20 లక్షల రూపాయలు డబ్బులను గుత్తేదారుడు తీసుకున్నట్లు ఆమె అన్నారు. వర్షాకాలం వస్తే గతంలో ఎలా ఉండేదో అదే విధంగా రోడ్డు దర్శనమిస్తుందని ఆమె అన్నారు గుత్తేదారుడు కోటి 20 లక్షల రూపాయలతో చేసిన పనులు ఏమి కనబడట్లేదని ఆమె అన్నారు డబ్బులు తీశారు పనులు మరిచారు అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారి పనులు ప్రారంభించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గిడ్డి ఈశ్వరిని కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర–జికే వీధి: అసెంబ్లీ ఎన్నికల అనంతరం గూడెం కొత్త వీధి మండల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తొలిసారిగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. మండల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మొక్కల రమేష్, మూర్ల కోటేశ్వరరావు, నాదెల పాండు రాజ్, చిట్టిబాబు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో ఆటల పోటీలు

విశాలాంధ్ర హుకుంపేట : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండలంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంధాలయంలో గురువారం విద్యార్థులకు, చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 20 మంది విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా స్థానిక గ్రంధాల య శాఖ అధికారిని వి మానస మాట్లాడుతూ విద్యార్థులు చదు వు తోపాటు వివిధ రంగాల్లోని క్రీడారం గాలు, వ్యాచర చన, డ్రాయింగ్ తో పాటు పలు రకాల పోటీలలో పాల్గొం టే విజ్ఞానం పెరుగుతుందని ఆమె చెప్పారు.దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు విద్యార్థులు పరిజ్ఞానం పెం పొందించుకొని సమాజంలో ఏ విధంగా నడుచుకోవాల న్న అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహిళా అధ్యక్షురాలు ఎస్ హైమావతి, గ్రంధాలయ సిబ్బంది. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారుల గుర్తింపు సర్వేను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–చింతూరు : చింతూరు మండలంలో 0–18 సం.లలోపు ఇంతవరకూ బడిలో పేరు నమోదుకాని ప్రత్యేకావసరాల చిన్నారుల గుర్తింపు, తదుపరి బడిలో పేరు నమోదుచేసే "సి.డబ్ల్యు.యెస్.ఎన్ – సర్వే" చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఐ.ఈ రిసోర్స్ పర్సన్స్ ఆర్.శ్యాంసుందర్‌బాబు, కె.జయలక్ష్మిలు సర్వే చేస్తున్నారు. ఈసర్వే కార్యక్రమాన్ని ఏయస్పార్ జిల్లా సహితవిద్యా సమన్వయకర్త కొమ్మ భాస్కరరావు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. దీనిలో భాగంగా మల్లెతోట గ్రామంలో సెరిబ్రల్ పాల్సీ వైకల్యం గల ధర్ముల హన్సికను, తన వివరాల నమోదును పరిశీలించారు, సర్వే జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవిషయంలో ఏమైనా సందేహాలుంటే మండల భవిత సెంటర్ ఐఈ రిసోర్స్ పర్సన్స్‌ని సంప్రదించాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో ఓట్లు లెక్కింపునకు సహకరించండి

రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

విశాలాంధ్ర–అరకులోయ : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపుకు రాజకీయ పార్టీలు సహకరించాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. స్ట్రాంగ్ రూం నుండి ఇవి ఎంలు కౌంటింగ్ హాలు తరలించి ఓట్లు లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేసామని చెప్పారు. స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కౌంటింగ్ సమయంలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ర్యాలీలకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. గత ఎన్నికలలో పోలిస్తే అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గంలో పోలింగ్ శాతం పెరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పక్కాగా అమలు చేస్తామన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల కౌంటింగ్ చేపడతామన్నారు కౌంటింగ్‌లో జాప్యం లేకుండా అందరూ సహకారం అందించాలని అన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌లు కౌంటింగ్ చేస్తామన్నారు. అనంతరం ఇవి ఎంలు స్ట్రాంగ్‌రూం నుండి కౌంటింగ్‌కు తరలించి లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పారు. ఏజెంటు బయటకు వెళ్లేటప్పుడు రిలీవర్‌కు ఐడి కార్డులు అప్పగించాలని సూచించారు. పాడేరు ఎ ఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ 144 సెక్షన్ సడలించే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. లౌడు స్పీకర్లు, బాణా సంచాలు టపాసులు పేల్చడానికి లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌటింగ్ పూర్తి చేయవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పోలింగ్ ప్రక్రియ గిరిజన ప్రాంతంలో ప్రశాంతంగా విజయ వంతంగా పూర్తి చేసామన్నారు. అదే విధంగా కౌంటింగ్ జరగాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాలలో సిసి కెమెరాలు, సి ఆర్‌పిఎఫ్ జవాన్ల భద్రత ఉంటుందన్నారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు లేకపోతే అనుమతించరని చెప్పారు. 100 మీటర్ల పరిధి నుండి నడుచుకుని రావాలని స్పష్టం చేసారు. అదేవిధంగా కౌంటింగ్ పూర్తి చేస్తామని చిన్నపాటి వీడియో తీసి వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈసమావేశంలో ఎస్డిసి వివిఎస్ శర్మ, తాహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు , వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

విలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు

సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి

7989138129, 7386603589

బాలింతలకు రక్తహీనత తగ్గించడంపై సమీక్ష

ఎంపీడీవో గీతాంజలి

విశాలాంధ్ర–సీతంపేట : ఐటీడీఏ వెలుగు సమావేశ మందిరంలో గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత నిర్మూలన పై మండల స్థాయి సమావేశం ఎంపీడీవో గీతాంజలి అధ్యక్షతన జరిగినది.సీతంపేట మండలంలోని 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పి.రంగలక్ష్మి, ఈవోపీఆర్ కే సత్యం, వెలుగు ఏపీఎం విజయ్ కుమారి ఈ సమావేశంలో పాల్గొని చర్చిస్తూ గర్భిణీలు బాలింతలలో రక్తహీనత తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంగన్వాడీ నుంచి అందుతున్న పోషణ, ఏఎన్ఎం మరియు మహిళా పోలీసులు, వివోఏలు సమన్వయంతో పర్యవేక్షించాలి అని ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం పూర్తి స్థాయిలో వారికి అందే

మలేరియా నియంత్రణకు దోమల మందు పిచికారీ : డిఎంఓ

విశాలాంధ్ర–పాచిపెంట : మలేరియా నియంత్రణ ధ్యేయంగా మొదటి విడత దోమల మందు పిచికారీ(స్ప్రేయింగ్) జిల్లాలో నిర్వహించడం జరుగుచున్నదని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి.జగన్‌మోహనరావు అన్నారు. ఈమేరకు ఆయన పి.కోనవలస, పనసలపాడు గ్రామాల్లో ఇంటింటికీ చేపట్టిన స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. స్ప్రేయింగ్ నిర్వహిస్తున్న తీరు,స్ప్రే నిబంధనలను ఏమేరకు పాటిస్తున్నరో తనిఖీ చేశారు.ఇళ్ళల్లో ఉండే గదులన్నిటికీ స్ప్రేయింగ్ సద్వినియోగం చేసుకోవాలని స్థానికులకు ఆయన సూచించారు.స్ప్రే పూర్తైన ఇళ్లకు మార్కింగ్ తప్పనిసరి అని ఆదేశించారు,మార్కింగ్ వేసిన ఇళ్ళల్లో స్ప్రే జరిగిన విధానాన్ని ఆయన తనిఖీ చేశారు.డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు సబ్ యూనిట్స్ పరిధిలో 401 మలేరియా ప్రభావిత గ్రామాల్లో మొదటి విడత స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నామని,ఇందులో సాలూరు సబ్ యూనిట్ పరిధిలో 126 గ్రామాల్లో దోమల మందు పిచికారీ జరుగుచున్నదన్నారు. ఈనెల 15న ప్రారంభమైన స్ప్రేయింగ్ వచ్చే నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు స్ప్రేయింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, సమన్వయ శాఖలతో కలసి శత శాతం స్ప్రేయింగ్ జరిగేలా చూడాలన్నారు. అనంతరం జీఎన్.పేట పిహెచ్సి తనిఖీ చేశారు. ప్రతీరోజూ ఓపిలో జ్వర లక్షణాలున్నవారు ఏమేరకు వస్తున్నారు, నిర్వహిస్తున్న నిర్ధారణ పరీక్షలు,వారి నివేదికల వివరాలపై ఆరాతీసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ స్తుతి,సబ్ యూనిట్ అధికారి ఎం.ఈశ్వరరావు, వి.శివకుమార్ ఆదిలక్ష్మి,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు టౌన్ : పట్టణంలో బంగారమ్మ కాలనీలో గిరిజన సంక్షేమ, బిసి సంక్షేమ వసతి గృహాల్లో స్ప్రేయింగ్‌ను జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి.జగన్ మోహనరావు గురువారం పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల మందు పిచికారీ చేస్తున్న తీరు, వినియోగించిన ఏసిఎం5 రసాయనం తనిఖీ చేశారు. రాబోయే సీజన్‌లో వసతి గృహ విద్యార్థు లకు జ్వరాలు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు స్ప్రేయింగ్ దోహదపడుతుందన్నారు. హాస్టల్‌లో అన్ని గదులు, టాయిలెట్ రూమ్స్‌కు స్ప్రేయింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో డ్రైడే కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని,వైద్య సిబ్బంది,మున్సిపల్,వార్డు సిబ్బంది సమన్వయంతో ప్రజలు డ్రైడే పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి మలేరియా,డెంగ్యూ నియంత్రణకు సమిష్టి కృషి చేయాలన్నారు. దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో అప్లోడ్ చేసి,వార్డు సచివాలయం కార్యదర్శులు పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎ ప్రియాంక, ఏఎంఓ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎం.ఈశ్వరరావు, సూపర్వైజర్ ఏవి.రత్నం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేదగణిత పండితులు నారాయణమూర్తి మృతి

విశాలాంధ్ర – పార్వతీపురం టౌన్: పట్టణానికి చెందిన ప్రముఖ వేద గణిత పండితులు, సంస్కృత పండితులు విశ్రాంత ఉపాధ్యాయులు, వేదగణిత ప్రవీణ, భగవద్ గీతా, రామాయణ భారత భాగవత ఉపన్యాసకులు, గ్రంధకర్త ఉచిత శిక్షణా తరగతుల ద్వారా వందలాది మందికి జీవితాన్నిచ్చిన ఆత్మ యోగి, హఠ యోగ నిష్ఠాతులు నేరెళ్ల నారాయణమూర్తి గురువారం తుది శ్వాసను విడిచిపెట్టారు. నారాయణమూర్తి మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అశ్రు నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు శ్రద్ధాంజలి ఘటించారు.

రాజు కుటుంబాన్ని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పరామర్శ

విశాలాంధ్ర–కురుపాం : జియ్యమ్మవలస మండలంలోని బి.జే పురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజు కొద్ది రోజుల క్రితం బైక్ ప్రమాదం లో మరణించడం తో కుటుంబ సభ్యులు లను గురు వారం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పరామర్శించారు. కుటుంబ సభ్యులు కు ధైర్యం నింపుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ముంపు ప్రాంతాలకు ఆనుకుని ఉన్న వరహాల గెడ్డ పాయలను పరిశీలన

విశాలాంధ్ర–బెలగాం : రాబోయే వర్షాకాలం దృష్ట్యా వరహాల గెడ్డ ఏడు కానాలను, వరహాలు గెడ్డ అవుట్ నుంచి వాటర్ ఫ్లో అయ్యేలా అవుట్ లెట్ వద్ద పాయలను వెడల్పు చేసి వాటర్ పోయేలా రైల్వే వారు పనిచేయడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ ఆ పనులను గురువారం ఉదయం పర్యవేక్షించారు. అలాగే పట్టణంలో గల జనశక్తి కాలనీ, బైపాస్ కాలనీ, గణేష్ నగర్ పలు ముంపు ప్రాంతాలకు ఆనుకుని ఉన్న వరహాల గెడ్డ పాయలను మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అడ్డంకులను తొలగించి చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీ, మేస్త్రి లు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఇంటర్ మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర–పార్వతీపురం : 2024–25 విద్యా సంవత్సరమునకుగాను నాలుగు ఇఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలల యందు ఇంటర్ మిగిలిన సీట్లకు దరఖాస్తుల కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్ ఒక ప్రకటనలో తెలిపారు..కురుపాం (ప్రస్తుతము) పార్వతీపురం, అనసభద్ర (ప్రస్తుతము) వైఎస్ వలస, కోటికపెంట (ప్రస్తుతము) సరాయివలస, జి.యల్.పురం నందు జూనియర్ కళాశాలల్లో వివిధ గ్రూపులలో (ఎంపిసి/బైపిసి/హెచ్ఈపి (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్,) నందు మిగిలి ఉన్న ఖాళీలకు ఇంటర్ మొదటి సంవత్సరములో ప్రవేశమునకు గాను 2023–24 విద్యా సంవత్సరములో ఎస్.ఎస్.సి పాసైన గిరిజన, గిరిజనేతర విద్యార్థిని విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తులను ఈనెల 18 నుండి 25వరకు చేసుకోవాలని ఈ ప్రకటనలో కోరారు. సెక్రటరీ, ఆం.ప్ర. గిరిజన సంక్షేమ గిరిజన గురుకులం, తాడేపల్లి ఆదేశాలు మేరకు ప్రకటన చేయడం జరిగిందన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

విశాలాంధ్ర–పార్వతీపురం టౌన్: పట్టణానికి తాగునీటి సరఫరా చేస్తున్న తోటపల్లి పోస్టల్ పంప్ హౌస్ కు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేటట్లుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ తెలిపారు. గురువారం విద్యుత్ అధికారులతో కలిసి తోటపల్లి బూస్టర్ పంపు హౌస్ ను పరిశీలించారు.ఇటీవల వర్షం కారణంగా తోటపల్లి రిజర్వాయర్ లో నీటి ఎద్దడి ఊట బావుల వైపుగా వెళ్ళటం వలన రంగు మారుతుందని బావులకు ఇరువైపులా ఇసుక బ్యాగులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ అంతరాయం వలన పంపింగ్ అనేది సరిగా జరగకపోవడం వలన పట్టణంలో తగినంత నీరు వంపిణీకు సరిపడక పోవడం వలన ఏపీ ఈపీడీసీఎల్ వారితో మాట్లాడి విద్యుత్ ఈఈ డి.ఈ లతో మాట్లాడి ప్రస్తుతం తోటపల్లి హెడ్ వాటర్ వర్క్స్ కు విద్యుత్ అంతరాయం కలుగుతుండడంతో ప్రత్యామ్నాయంగా గరుగుబిల్లి మండలం నాగూరు నుంచి అదనంగా 11కే.వి లైనును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చారన్నారు. పట్టణంలో త్రాగునీరు సరఫరా నిమిత్తం సచివాలయ సిబ్బందితోపాటు వాల్వ్ ఆపరేటర్లతో టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనందరావు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్‌లో పంచాయతీ హెచ్చరిక బోర్డు

విశాలాంధ్ర–కురుపాం : మేజర్ పంచాయతీ కురుపాం పరిధిలోని పూతికవలస గ్రామానికి అనుసరించి ఎంవీ.ఆర్.నగర్ పేరుతో వేసిన రియలేస్టేట్ లేఅవుట్‌లో గురువారం కురుపాం గ్రామ సచివాలయం సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.పలు లేఅవుట్‌లు వేసిన వీరు ఈసైట్లకు ఇంతవరకు ఎటువంటి పంచాయతీ లేదా బుడ, రెవెన్యూ లాండ్ కన్వర్షన్ అనుమతులు తీసుకోలేదు. ఇష్టానుసారుగా అమ్మకాలు జరపడంతో పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇకనుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకాలు చేసిన పంచాయతీ రాజ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలియజేశారు. విఆర్ఓ స్వరాజ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర–మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఎస్సీ వీధికి చెందిన మాధవి (39) వయసు వీళ్ళకి ఇద్దరు పిల్లలు వీళ్లకు పెళ్లయి 14 సంవత్సరాలు అవుతుంది. తన భర్త కృష్ణంరోజు మద్యం తాగి వస్తున్నాడని మనస్థాపానికి గురై కిరోసిన్ పోసుకొని అంటించుకుంది. వెంటనే మక్కువ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా మెరుగైన చికిత్స నిమిత్తం పార్వతీపురం హాస్పిటల్‌కి తరలించారు. మక్కువ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు.

యూజేఎఫ్ డైరీలు ఆవిష్కరణ

విశాలాంధ్ర–జి మాడుగుల : మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్లో గురువారం స్థానిక సీఐ రమేష్ యూజేఎఫ్ డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు జిల్లాలకు సంబంధించి మంచి విలువైన సమాచారంతో డైరీలను రూపొందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇంత మంచిగా డైరీలను రూపుదిద్దించిన ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూజీఎఫ్ ప్రతినిధి రాము మాట్లాడుతూ యూజీఎఫ్ అన్ని యూనియన్లకు అతీతంగా ఉంటుందని. అదేవిధంగా జనం కోసం మనం అనే సిద్ధాంతంతో యుజిఎఫ్ పనిచేస్తుందని ఆయన అన్నారు మంచి విలువలతో కూడిన ఈ డైరీనీ ఆరు జిల్లాలలో ఉన్న ప్రతి విలేకరులకు చేరాలని ఉద్దేశంతో 17 టీములుగా తయారుచేసి ఆరు జిల్లాలు ఉన్న ప్రతి మండలం ఉన్న విలేకరికి డైరీ చేరే విధంగా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యుజిఎఫ్ ప్రతినిధులు రవి 99.జి మాడుగుల విలేకరులు అరుణ్ సత్యనారాయణ జాన్ గుప్త శ్రీను అమీర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు

విశాలాంధ్ర–పార్వతీపురం టౌన్: స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి నిమిత్తం పిఎం– యుఎస్ హెచ్ఎ పథకం క్రింద 5కోట్ల రూపాయలు మంజూరు చేయబడినదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పిఎం–యుఎస్ హెచ్ఎ టీం ఇంజనీర్ల బృందం కళాశాలకు వచ్చి అన్ని గదులను, ఆటస్థలమును చూసి వాటి బాగుకోసం ప్లాన్ చేయుటకు ప్రణాళికలు తయారు చేయడంతో పాటు గర్ల్స్ హాస్టల్ నిర్మాణం కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే కళాశాలలో గురువారం మెగా జాబ్‌మేళా 16 కంపెనీలతో వచ్చి ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగిందనిఈ జాబ్ మేళా కోసం సుమారు 512 మంది నిరుద్యోగులు పాల్గొనిరి. వీరిలో 221 మంది ఎంపికయ్యారన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర.-వి.ఆర్.పురం... పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా గుర్తించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని రేఖ పల్లి పంచాయతీ సర్పంచ్ పూనెం సరోజిని పేర్కొన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యం లోపించకుండా ప్రజల ఆరోగ్య రీత్యా పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, సర్పంచ్ ఆధ్వర్యంలో అంతర్గత వీధులు డ్రైనేజీలు శుభ్రం చేసే కార్యక్రమాన్ని శానిటేషన్ దగ్గరుండి చేయించారు కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

రసీదును పొంది మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-పాచిపెంట... ఖరీఫ్ సీజన్లో పత్తి సాగును దృష్టిలో ఉంచుకుని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు.పత్తి సాగుపై తగు సలహాలు సూచనలు రైతులకు అందించాలని బుధవారం నుండి శనివారం వరకు నాలుగు రోజులపాటు గ్రామాలలో నిషేధిత పత్తి విత్తనాల సమాచారాన్ని రైతులకు తెలియజేయా లని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. రాయి గుడ్డి వలస పంచాయితీ పరిధిలోని భీమం దొర వలస గిరిజన గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ నిషేధిత పత్తి విత్తనాలు విక్రయించిన లేదా సాగుచేసిన చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయి అని అన్నారు. కాబట్టి రైతులు విత్తనాలు కొనేటప్పుడు. సంబంధిత డీలర్ వద్ద నుండి బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎరువులు గాని పురుగు మందులు గాని ముఖ్యంగా విత్తనాల విషయంలో రైతులు అజాగ్రత్తగా ఉండకూడదని అన్నారు. రైతులందరూ లైసెన్స్ కలిగిన విత్తన విక్రయ దారుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలయ్యిందన్న ఆత్రుతతో నిషేధిత విత్తనాలు విక్రయాలు జరిగే ప్రమాదం ఉన్నందున రైతులు జాగ్రత్త పడాలని కోరారు. గ్రామాలలో ఎవరైనా నిషేధిత పత్తి విత్తనాలను విక్రయిస్తే సమాచారాన్ని వెంటనే వ్యవసాయ శాఖకు తెలియజేయాలని కోరారు గ్రామ వ్యవసాయ సహాయకులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు నిషేధిత పత్తి విత్తనాల వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని అలాగే భూసారం తగ్గి పర్యావరణం దెబ్బతింటుందని రైతులకు వివరించారు.

చిరుధాన్యాల సాగును పెంచాలనీ అన్నారు .గిరిజన రైతులకు 90 శాతం విత్తన రాయితీని సద్వినియోగం చేసుకొని చిరుధాన్యాల సాగును పెంచాలని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 పురస్కరించుకుని సరైన మద్దతు ధర తో ప్రభుత్వమే చిరుధాన్యాలు కొనుగోలు చేస్తుందని చెప్పారు. గిరిజన రైతులందరూ చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని అలాగే పత్తి మరియు మొక్కజొన్న పంటలలో అంతర పంటలు సాగు చేయాలని కోరారు. అంతర్ పంటల వలన ఒక పంటకు వెచ్చించిన మదుపుతో రెండు పంటలను పొంది లాభాల ఆర్జించవచ్చునని తెలిపారు.ఈ

విశ్లేషకులకు సైతం అంతుచిక్కని సాలూరు నియోజకవర్గ ఓటర్ నాడి

గెలుపుపై ఎవరు ధీమా వారిదే

విశాలాంధ్ర-పాచిపెంట : రాజకీయాలలో తలపండిన విశ్లేషకులకు సైతం సాలూరు నియోజకవర్గ ఓటర్ నాడి అంతు పట్టడం లేదు. గెలుపు పై ఇరు పార్టీలు ఎవరు ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల జరిగిన నాటి నుండి రూ నుండి మండలాల వారీగా బూతుల వారీగా బేరీజులు వేసుకుంటున్న ఏపార్టీకి ఎంత మెజారిటీ వస్తుందా అన్నదానిపై ఖచ్చితమైన క్లారిటీ రావడంలేదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికలలో వైకాపా పార్టీకి మండలాల వారీగా వచ్చిన మెజారిటీని బట్టి ఈసారి సాలూరు నియోజకవర్గం లో వైకాపా పాగా వేస్తుందని వైకాపా పార్టీ నాయకులు గట్టిగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం ప్రతి మండలంలో తమకు కేడర్ పెరిగిందని సాలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీకే మెజారిటీ వస్తుందని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు 2019లో వచ్చిన మెజార్టీని బట్టి సాలూరులో వైకాపా అభ్యర్థి రాజన్న దొర గెలుపు పై ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైకాపాకు కంచుకోటగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన వాటర్లు వైకాపా పార్టీ గుర్తుపై వేస్తారన్న ధీమా అనాయకులలో ఉంది .అధిక శాతం మంది గిరిజన వాటర్లు నోటాకు వేసారేమోనన్న అనుమానం కూడా విశ్లేషకల నుండి వ్యక్తం అవుతుది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతా లైన కోటియా ప్రాంత గ్రామాలనుండి కూడా ఆంధ్రకు ఓటర్ల తరలించి ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని సాలూరు రూరల్ వైకాపా నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే టిడిపి మాత్రం వైకాపా కంచుకోటగా ఉన్న గ్రామాలలో పాగవేసామని అదే మా గెలుపుకు దోహదపడుతుందని ధీమ వ్యక్తం చేస్తున్నారు అయితే సాలూరు నియోజకవర్గం ఓటర్ నాడీ మాత్రం 2024 సార్వత్రిక ఎన్నికలలో అంతు చిక్కడం లేదని ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయో ఎంత మెజారిటీ వస్తుందో కూడా అంచనాలు వేయలేకపోతున్నామని తలపండిన రాజకీయ విశ్లేషకులు సైతం తలలు పట్టుకుంటున్నారు. సాలూరు మండలం మక్కువ మండలాలలో వస్తున్న మెజారిటీ సాలూరు టౌన్ సమం చేస్తే పాచిపెంట మండలం మెంటాడ మండలం ఓటర్లు తీర్పు కీలకముకానుందని విశ్లేషకులు అంచనా. మునుపెన్నడూ లేని విధంగా సాలూరు నియోజకవర్గంలో నువ్వా నేనా అన్న రసకందాయం లో రెండు పార్టీలు బలబలాలను విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఇరు పార్టీ అభ్యర్థులు గెలుపు పై ఎవరు ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఇరు పార్టీలలో ఉత్కంఠ మొదలైంది.

వ్యవసాయ రంగంలోనే గాక, వ్యాపార రంగంలోనూ రాణిస్తున్న మాలి తెగ మహిళలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఏడాది పొడవునా కూరగాయలు సాగు చేసే "మాలి" తెగ మహిళలే మన్య ప్రాంత వారపు సంతలలో కూరగాయలు విక్రయించే వ్యాపారులుగా రాణిస్తున్నారు. గతంలో మైదాన ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు అక్కడనుండి తీసుకువచ్చే కూరగాయలతో పాటు " మాలి " తెగకు చెందిన గిరి రైతులు సాగు చేసి ఉత్పత్తి చేసిన వివిధ రకాల కూరగాయలను రైతుల వద్ద కొనుగోలుచేసి వారపు సంతలలో విక్రయించే వారు అదే క్రమంలో ఎక్కువగా కొనుగోలు చేసిన ఉత్పత్తులను మైదాన ప్రాంతానికి తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం "మాలి" తెగ మహిళలు వ్యాపారస్తులుగా విక్రయాలు ప్రారంభించిన తరువాత స్థానికంగా గిరిజనులు ఉత్పత్తి చేసిన కూరగాయలనే గాక మైదాన ప్రాంతం నుండి వచ్చిన కూరగాయలను సైతం "మాలి" తెగ మహిళలు కొనుగోలు చేసి మన్య ప్రాంతా వారపు సంతలలో విరివిగా విక్రయిస్తున్నారు. నిత్యం శ్రమించే మాలి తెగ రైతులు అటు సాగు ఇటు క్రయవిక్రయాలు చేపడుతుండడంతో మన్య ప్రాంతంలో కూరగాయల ఉత్పత్తి క్షీణించింది. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో వారపు సంత జరుగుతుండడం, ఆ సంతలకు కూరగాయలు తీసుకువెళ్లి విక్రయించడం వలన "మాలి" తెగ మహిళలు పూర్తిస్థాయిలో సాగుపై శ్రద్ధ వహించలేకపోతున్నారు. దీంతో వారు సాగు చేసిన కొద్దిపాటి కూరగాయలకు తోడు మైదాన ప్రాంతంలో ఉత్పత్తి అయిన కూరగాయలను కొనుగోలు చేసి వారపు సంతలలో క్రయవిక్రయాలు సాగిస్తూ 'మాలి' తెగ మహిళలు ఆర్థికంగా రాణిస్తున్నారు.

పకడ్బందీగా, పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపు ప్రక్రియ వీడియో, సిసి కేమారాల కనుసన్నల్లోలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత

విశాలాంధ్ర-పాడేరు : జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపును అత్యంత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా లేక్కించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. కలక్టరేట్ విసి సమావేశ మందిరంలో గురువారం ఆర్ ఓలు, ఎఆర్ఓ లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు మునుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఆయా టేబుల్స్ కు కేటాయించిన ఇవిఎంలను కౌంటింగ్ హాలుకు చేరవేయడం దగ్గరనుండి ప్రతి అంశమూ వీడియో చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిభందనల ప్రకారమే ప్రతి ఒక్కరూ ప్రవర్తిన్చాలన్నారు. కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఎదురెదురుగా ఏర్పాటు చేయాలని, ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సహాయకులు, ఒక పర్యవేక్షకులు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, ప్రతి రౌండ్ పూర్తైన వెంటనే ఎదురుగా ఉన్న అబ్జర్వర్, ఆర్ ఓ దగ్గర ఉన్న బోర్డులో ప్రకటించాలని, అదేవిధంగా అనౌన్స్ చేయాలని సూచించారు. ముందుగా ఇటిపిబి, పోస్టల్ బ్యాలేట్లు లెక్కింపు ప్రారంభించాలని, అర్ధ గంట తరువాత ఇవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటును సక్రమంగా గుర్తించాలని, ముందుగా ఫారం బి కవర్ ఓపెన్ చేసి డిక్లరేషన్ ఉన్నది, లేనిది చూసి మాత్రమె పోస్టల్ బ్యాలెట్ ఉన్న పైనా కవర్ ను చెల్లుబాటు అయ్యేదిగా గుర్తించి వేరు చేయాలని, అదేవిధంగా చెల్లుబాటు పోస్టల్ బ్యాలెట్ ఉన్న చిన్న కవర్ వేరు చేయాలని, సూచించారు. అప్పుడు మాత్రమే చెల్లుబాటు అయ్యే కవర్లలోని పోస్టల్ బ్యాలెట్లు పరిశీలించి లేక్కిన్చాలన్నారు. అనంతరం ఇవిఎంలలో ఓట్లను లెక్కించాలన్నారు. ఈ ప్రక్రియ అంతా ఒక క్లోజ్డ్ మెస్ లో జరుగుతుందని, కౌంటింగ్ ఏజంట్లు మెస్ బయట నుండే పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా ఏ టేబుల్ కు కేటాయించబడిన ఏజంట్ ఆ టేబుల్ వద్ద మాత్రమె ఉండాలని, ఇంకో టేబుల్ వద్దకు వెళ్ళడం నిషేధం అన్నారు.

ఉదయం ఐదు గంటలకే రేండమైజేషన్, టేబుల్ కేటాయింపు జరగాలని, కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో బారికేడ్స్ ఏర్పాటు చేసి అధీకృత పాస్లు ఉన్న వారినే కౌంటింగ్ హాలుకు బారికేడ్ల ద్వారా పంపటం జరుగుతుందని, మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మొబైల్స్, ఇతర గాడ్జెట్లు అనుమితించేది లేదని స్పష్టం చేసారు. కౌంటింగ్ ఏజంట్లకు అవసరమైన స్టేషనరీని ఎన్నికల సిబ్బందే అందిస్తారని తెలిపారు. మీడియా వారు కూడా తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ అందజేసిన పాసులు కలిగి ఉండాలని, వారు వీడియో లేదా ఫోటోలను దూరం నుంచే తీసుకోవాలని, కౌంటింగ్ సిబ్బందిని తీయరాదని సూచించారు.

వర్చువల్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో పాడేరు, అరకు వ్యాలీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులైన జేసి భావన వశిస్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ఆయా నియోజక వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు, డిఆర్ఓ బి. పద్మావతి పాల్గొనగా రంపచోడవరం నుండి రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బిసిజి టీకాతో క్షయ వ్యాధికి అడ్డుకట్టు

విశాలాంధ్ర-జీకే విధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2025 చివరి నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నివారించాలన్న లక్ష్యంగా బి సి జి టీకా కార్యక్రమం మొదలుపెట్టాయని జీకే వీధి వైదాధికారులు వినయ్ కుమార్ అచ్యుత్ తెలిపారు. రింతాడ వన్ సచివాలయం ఆసరాడ సబ్ సెంటర్ వద్ద గురువారం బి సి జి టీకా కార్యక్రమం దగ్గరుండి డాక్టర్ వినయ్ పరిశీలించారు. మధుమేహం ఉన్నవాళ్లు కూడా ఈ బీసీజీ టీకా వేసుకోవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాలని క్షయ ఉండేవాళ్లు కాంటాక్ట్ సభ్యులు కూడా ఈ టీకా ప్రతి ఒక్కరూ చికెన్ సెల్ పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం సత్య నారాయణ, ఏఎన్ఎం ఎల్ భాగ్య లక్ష్మి, సచివాలయం ఏఎన్ఎం పి కుమారి, ఆశలు డి.రాజేశ్వరి, జే.నాగమణి, ఓ.డినకుమారి, అంగన్వాడీ టీచర్ కే.పార్వతి పాల్గొన్నారు.

రామాలయం పురవీధుల్లో నగర సంకీర్తన

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలో గురువారం నాడు శ్రీమన్నారాయణ వైసాక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి గుడి నుండి రామాలయం పురవీధులలో శ్రీమన్నారాయణ నమశ్వరణ భజన చేస్తూ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించినట్లు మత్స్యరాస మత్స్యరాజు గాబ్బాడి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వలన .ప్రపంచంలో ఉన్న జీవారసులంతా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీమన్నారాయణని స్మరిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది. వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సమరసత జిల్లా కన్వీనర్ మత్యరాస మత్యరాజు, గబ్బాడి శేఖర్, గుడి పూజారి కిముడు మత్యలింగ చారి, కె.సన్యాసిరావు, వి.శ్రీను, అడపా బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విద్యుత్ శాఖ ఏఈ

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం మండలంలో గిరిజనులకు సంపూర్ణ ఆరోగ్యం అందాలనే సదుద్దేశ్యంతో రంపచోడవరం డివిజన్ విద్యుత్ శాఖ ఏఈ, సెంటినెల్ పవర్ క్లబ్ వారి ఆధ్వర్యలో ఈనెల 24వ తేదీన మండల కేంద్ర మైన ఇందుకూరుపేట నిర్వహించే వైద్య శిబిరంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఈ సేవలు ఉంటాయని విద్యుత్‌శాఖ అధికారులు తెలియ జేశారు. ఇందుకూరుపేట గ్రామంలో శ్రీ శక్తి భవనం నందు కంటి పరీక్షలు, రక్తపరీక్షలు చేయడానికి డాక్టర్లు వస్తున్నారని కంటి పరీక్షలు చేసి సమస్యలు ఉంటే ఆపరేషన్ చేసి కళ్లజోళ్లు ఇస్తారన్నారు. షుగర్, బి.పి. టెస్టులు చేస్తారని అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవా లని ఓ ప్రకటనలో కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-అడ్డతీగల : శుక్రవారం నేషనల్ హైవే రోడ్ల విస్తరణలో భాగంగా విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్) అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాలకు సంబంధించిన గ్రామాలకు ఉ.08.00 గం. నుండి మధ్యాహ్నం 01.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. విద్యుత్ శాఖ ఇ ఇ యం డి యూసఫ్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

ఆదివాసి ప్రాంతాల్లో అదనపు రెసిడెన్షియల్ కాలేజీలు ప్రారంభించా..

ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర జిల్లా అధ్యక్షులు రోబ్బా లోవరాజు, ఇంటికుప్పల రామకృష్ణ

విశాలాంధ్ర - కురుపాం : 10వ తరగతి పాస్ అయిన ప్రతి ఆదివాసి బిడ్డకు కూడా కాలేజీల్లో సీట్లు కేటాయించేటట్లు రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన విభాగం లో ఉన్న ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించాలి. గతంలో ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం జనాభా ప్రాతిపదికన ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసులు ఉన్నత చదువులు చదవాలని ఉద్దేశంతో కొన్ని కాలేజీలు స్థాపించడం జరిగింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనాభా పెరగడంతో ఆదివాసులందరూ ఉన్నత చదువుల వైపు ఆదివాసులు దృష్టి పెడుతున్న క్రమంలో ప్రతి ఆదివాసి బిడ్డకు కూడా పదవ తరగతి పాస్ అయిన ప్రతి ఒక్కరికి సీట్లు కేటాయించేటట్లు చూడాలని కోరుచున్నాము. అలాగే అదనపు కాలేజీలను కూడా వెంటనే ప్రారంభించాలి.

పాల్ రాజు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక మండలం మేడువాయి డా. పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో పాల్ రాజ్ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వరలక్ష్మి, సెక్రెటరీ జకరయ్య, ట్రెజరర్ విక్టోరియా మాట్లాడుతూ తన తండ్రి పాల్ రాజు భవిష్యత్ లొ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలను కునేవారని, కానీ అందుకు భిన్నంగా అయన సమాజ సేవా నిర్వహించారని అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల వెనుకబడిన ప్రాంతంలో స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు దోహద పడ్డారన్నారు. చెడు సమస్యలు సృష్టించిన ఎన్నో సమస్యలను ఎదుర్కొని కాలేజీ అభివృద్ధికి తోడ్పడారన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పేదల కు చేసిన సహాయం చిరస్మరీయమన్నరు. ఈ కాలేజీలో చదివిన ఎంతో మంది విద్యార్థులు విదేశాలలో ఉద్యోగాలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ శాంతిని స్థాపించడమే ఇస్లాం ప్రథమ లక్ష్యం : జమాల్ ఖాన్

విశాలాంధ్ర-చింతూరు : ప్రపంచ శాంతిని స్థాపించడమే ఇస్లాం ప్రథమ లక్ష్యమని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పేర్కొన్నారు. గోకవరం మండలం లోని గోపాలపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీద్ హంజా (మసీదు) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మసీదు నిర్మాణానికి ముస్లిం ట్రస్ట్, ఎమిరేట్స్ వారి సహకారంతో నిర్మించిన మసీదులో జమాల్ ఖాన్ ముఖ్య వక్తగా ప్రసంగించారు. ముస్లిం సహోదరులు అందరూ భక్తిశ్రద్ధలతో ఐదు పూటల నమాజ్ ను జరుపుతూ క్రమశిక్షణతో మెలగాలని, నియమ నిబంధనలు పాటించాలని, ముస్లింల ప్రకారమే సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అందరితో ఆరోగ్యంగా కలిసిమెలిసి సోదరభావంతో మెలగాలని ప్రపంచ శాంతి కొరకు అల్లాను నిత్యం దువా చేయాలని అన్నారు. ఆకలి దప్పులతో ఉన్న అన్నార్తులను చేరదీయాలని కష్టకాలంలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించాలని, ఖురాన్ చూపిన మార్గంలో అందరూ నడవాలని ఈ సందర్భంగా ముస్లిం సహోదరులను ఉద్దేశించి మాట్లాడారు .అనంతరం మసీదు కమిటీ పెద్దలు జమాల్ ఖాన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీదు నిర్మాణానికి ముఖ్యపాత్ర వహించిన రాజోలు వాస్తవ్యులు జిలాని, ముసలి ఇంట్రస్ట్ సభ్యులు సుభాని గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం

విశాలాంధ్ర.-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పాత రాజుపేట వడ్డిగూడెం రాజుపేట కాలనీ గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించేందుకు ఉదయము నుండే భక్తజనులు ఆయా ఆలయాల నందు బారులు తీరారు. స్వామివారితిరు కళ్యాణ మహోత్సవం ఉదయం 10:30 గంటలకు అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాలు నడుమ భక్తజన సందోహం మధ్య వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణ మహోత్సవం గురువారం నిర్వహించారు. స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆయా ఆలయాల కమిటీల సభ్యులు తగుఏర్పాట్లు చేశారు , స్వామివారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణాలలో భక్త జనులందరికీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తజనులందరూ స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి త రించారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం : మండలకేంద్రంలో సువర్ణముఖినదీ ప్రక్కన ఉన్న శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ప్రతీ గురువారం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండే అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామానుజాచార్యులు, ఆమంచి శ్రీనివాసాచార్యులు, కె.మురారి, బృందావనం, ఉదయ కృష్ణమాచార్యులు, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, మనోజ్ వంశీ కృష్ణమాచార్యుల,విహారీ ఆధ్వర్యంలోపూజలను బ్యాచుల వారీగా నిర్వహించారు. ప్రతీగురువారం జరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్తభక్తులు కూడా రాకతో ఆలయ ప్రాంగణం భక్తజనంతో కిటకిట లాడుతుంది. పెద్దఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారంతా భక్తి శ్రద్ధలతో, ఉపవాసం ఉండి పూజలు చేయడం గమనార్హం. అన్నివర్గాలకు చెందిన భక్తజనం నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ, ప్రదక్షిణలు చేసి పూజలను నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సుల ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారు. స్వామివారిని రకరకాల పూలతో, పూలమాలలతో చేస్తున్న అలంకరణ అందరిని ఆకట్టుకుంటుంది. ముడుపులు పూజలకు వచ్చే భక్తజనం వారివారి సెల్ఫోన్లో స్వామివారిచిత్రాన్ని బంధించి స్టేటస్ లో పెట్టుకోవడం గమనార్హం.

గ్రామాల్లో ప్రజలు సంయమనం పాటించాలి: ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం : సార్వత్రిక ఎన్నికల కౌంటింగు జూన్ 4న జరగనున్నందున అంతవరకు మండల ప్రజలు సంయమనం పాటించాలని ఎస్సై ఎం.రాజేష్ తెలిపారు.గురువారంనాడు మండలంలోని తామరఖండి, బగ్గందొర వలస, బల్లకృష్ణాపురం గ్రామాల్లోని ప్రధానకూడల్లువద్ద నాయకులతో, ప్రజలతో ఎస్ఐ రాజేష్ మాట్లాడారు.ఎన్నికలకు సహకరించిన తరహాలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్నందున అప్పటి వరకు ప్రజలు సంయమనంతో ఉండాలని, ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడ ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఇప్పటికే నమోదు చేసిన బైండోవర్ వ్యక్తులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారుల ఆదేశాలతో పాటు పార్వతీపురం శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారయిన ఆర్డీఓ ఆదేశాలు మేరకు ఎన్నికల కౌంటింగ్ వరకు అన్ని గ్రామాల్లో24గంటలపాటు నిఘా పెట్టామని తెలిపారు. గ్రామాల్లో గొడవలకు ఎవరైనా ప్రేరేపిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలకు సహకరించినట్లే, కౌంటింగ్ వరకు కూడా పూర్తి సహకారాన్ని అందించి శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం అన్ని గ్రామాలలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

రక్తహీనతపై శ్రద్ధ వహించాలి : ఎంపిడిఒ ఈశ్వరరావు

విశాలాంధ్ర-పార్వతీపురం : రక్తహీనతపై శ్రద్ధవహించాలని ఎంపిడిఓ ఈశ్వరరావు కోరారు. గురువారం సీతానగరం, పెదంకలం వైద్యాధికారులతో, సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాలు సూచనలు మేరకు నిర్వహిస్తున్న ప్రిజమ్ కార్యక్రమం గూర్చి వివరించారు. ఈసమావేశంలో గర్భిణిలలో రక్తహీనత, ప్రసవ మరణాలు, తల్లిబిడ్డల నమోదు, ఎబిహెచ్ఎ యాప్ నమోదు, ఆసుపత్రిప్రసవాలు, తదితర అంశాలపై చర్చించారు. గర్భిణీలలో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రక్తహీనత గల గర్భిణీ స్త్రీలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించి నివేదిక అందించాలని తెలిపారు. వైద్యసిబ్బంది తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రసవ మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలని కోరారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రైడే తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కాలువలలో పూడికతీత, బహిరంగ స్థలాలలో నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈసమావేశంలో పి.హెచ్.సి.డాక్టర్లు పావని, రాధా కాంత్, ప్రభుతేజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరులోనే గాక రాష్ట్రంలోనూ కూటమి కొలువు దీరడం ఖాయం

తెదేపా సీనియర్ నాయకుడు బేతాళుడు



విశాలాంధ్ర-చింతపల్లి : పాడేరు నియోజకవర్గంలో కూటమి తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. స్థానిక చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ, ట్రస్టు సభ్యులతో కలిసి గురువారం పాడేరులో కూటమి తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలలో నిర్వహించిన కార్యక్రమాలపై, జూన్ 4న విలువడే ఎన్నికల ఫలితాలపై ఆమెతో చర్చించారు. పాడేరు నియోజకవర్గం లో కూటమిదే విజయమని, అదే క్రమంలో రాష్ట్రంలోనూ రాబోయేది కూటమి ప్రభుత్వమేనని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25 నుంచి డొంకరాయి పవర్ కెనాల్ మరమ్మతు పనులు

విశాలాంధ్ర-సీలేరు... డొంకరాయి పవర్ కెనాల్ మరమ్మత్తు పనులు ఈ నెల 25 నుంచి నిర్వహించనున్నారు. సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని 16కిలో మీటర్ల పొడవు ఉన్న డొంకరాయి పవర్ కెనాల్ రెండు రీచ్‌ల పరిధిలో సుమారు రూ.1.5 కోట్ల నుంచి రూ.2కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు నిర్వహించేందుకు జెన్‌కో అధికార్లు చర్యలు చేపడుతున్నారు.ఈ పనుల కోసం ఇటీవల జెన్‌కో ఉన్నతాధికార్లకు స్థానిక అధికార్లు నివేదికను పంపించగా సీలేరు కాంప్లెక్స్‌లో పర్యటించిన జెన్‌కో హైడల్ డైరెక్టర్ ఎంవివి.సత్యనారాయణ ఇటీవల కెనాల్‌ను పరిశీలించి వెళ్లారు. ఈ నేపథ్యంలో పవర్ కెనాల్ మరమ్మత్తు పనులకు ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10వరకు ఉన్నతాధికార్లు ఎల్‌సి అనుమతులు మంజూరు చేయడంతో రెండు రీజ్‌ల్లో కెనాల్ గ్రౌంటింగ్, కాంక్రీట్ పనులు నిర్వహణ కోసం స్థానిక జెన్‌కో అధికార్లు చర్యలు వేగవంతం చేస్తున్నారు. దీనికి కోసం సీలేరు కాంప్లెక్స్‌లోని కాంట్రాక్టర్లకు రెండు రీచ్‌లో పనులు కోసం అవసమయ్యే ఇసుక మెటల్ సిమెంట్ తదితర సామగ్రిని ఆయా రీచ్‌ల్లో సిద్ధం చేసి ఉంచాలని జెన్‌కో అధికారుల ఆదేశాలు జారీ చేశారు. కాగా పవర్ కెనాల్ మరమ్మత్తుల పనులు జరిగే సమయంలో ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10వరకు డొంకరాయి, పొల్లూరు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని నిలిచిపోనున్నట్లు జెన్‌కో అధికార వర్గాల ద్వారా సమాచారం. ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్ పరిధిలో 5 నుంచి 5.5మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.